యేసుక్రీస్తు అందరికీ ప్రభువు


CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY
CIRCULATED IN ANDHRA PRADESH

APTEL 09294/01/1/2006-\TC

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం | సంపుటి : 1 | సంచిక : 4 | ఎడిటర్ : వై. కనకరాజు | అక్టోబర్ 1-14 | పేజీలు : 8 | వెల : రూ. 5/-




**ఆయన నామము పరిశుద్ధమైనది పూజింపదగినది (కీర్తన111:9)**

ప్రియులారా!


ఆస్తికులు (దేవుడున్నాడని నమ్మువారు) కానీండి,క్రైస్తవులు కానీండి"దేవుని నమ్మినవారు" పూజింపవలసింది కేవలం దేవున్ని, ఆయన నామాన్ని మాత్రమే. లోకంలో అనేకులు దేవున్ని పూజించుటకు బదులు మానవులలో ఘనులైన వారిని పూజించుట చూస్తున్నాము. అలా పూజింపబడువారు పూజార్హులా అని ఆలోచిస్తే వారెప్పటికిని పూజార్హులు కానేరరు. ఎవరునూ దేవునితో సమానులు కాలేరు, చరాచర సృష్టిని చేసి తన మహిమా బలాతిశయజ్ఞానంతో పరిభ్రమింపచేసి, విశ్వంలో గల ఎటువంటి పదార్థం వలన నశింపకుండునట్లు కాచి, కాపాడుతున్న దేవునితో ఎవ్వరు సమానులు కాగలరు ఆలోచించండి! మనం ఎవరిని ఆయనతో సమానునిగా చేయగలం? దేవుని శక్తి నెరిగిన వారెవరూ అలా చేయుటకు సాహసించలేరు. మానవులలో ప్రసిద్ది చెందినవారు గౌరవింపదగినవారు. వారు బ్రతుకుకాలంలో చూపిన మంచి నడత వారిని సన్మానానికి పాత్రులనుగా చేస్తుంది. వారిని తోటివారిచే సన్మానింపదగిన వారిగా మారుస్తుంది. ఇందులో ఎటువంటి సందేహమక్కరలేదు. మనలో అనేకులు వారు చూపిన, చేసిన వాటివైపు ఆకర్షించబడినవారిని అనుకరించే వారిగా ఉండుటకు ఇష్టపడ్డారు. అలా మానవులందరూ మంచి మార్గాన నడవాలనే దేవుని సంకల్పం. అందుకే దేవుడు అలాంటి వారిని భూమిపై గొప్పగా జీవింపజేస్తారు. వారికి ఘనత కలుగజేస్తారు. అలాంటి ఘనత పొందిన వారిలో ప్రభువైన యేసుక్రీస్తు అగ్రగణ్యులుగా మనకు కనబడ్డారు. ప్రపంచంలో కాలాన్ని లెక్కించుటకు ఆయన 'శకాన్ని' వాడుట మనకందరకును తెలుసు. చరిత్రకాలాన్ని లెక్కించుటకు ఆయనే మధ్యవర్తి. ఆయనకు ముందు సం॥లను "క్రీస్తు పూర్వమని" అయన జన్మించిన తరువాత సం॥లను "క్రీస్తు శకమని" లెక్కించుటకు జగద్విదితం. ఆయన శక పురుష డు, అద్వితీయుడు (ద్వితీయుడు లేనటువంటివారు, ఒకే ఒక్కరు). అటువంటి స్థానం ఇప్పుడు మరెవరికినీ ఇచ్చుటకు

(మిగతా 2వ పేజీలో...)

**జరిగిన, జరగబోవు, టి.వి కార్యక్రమాల వివరాలకై లోపలి పేజీల్లో...**

## క్రీస్తునందు జతపనివారిచే 'విశాఖ' విశ్వాసులకు సమృద్ధిగల జీవాహారం...







**సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం**

# పూజార్హుడు

వీలుకాదు. ఇచ్చుటకు ప్రపంచ మేధావులు ఆలోచన చేసినను అది కుదిరే పనికాదు. యేసుక్రీస్తుకు అంతటి ఘనత కలుగుటకు కారణం మనకందరికిని పరలోకపు తండ్రియైన దేవుడు కారణమనే సంపూర్ణ వివరణ క్రైస్తవనాడు మొదటి రెండవ సంచికలలో చదివారు. మానవులు ఆయనను శక పురుషునిగా ఎలక్షను ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఎన్నుకోలేదు. శక పురుషునిగా ఎన్నుకొనుటకు కొందరి ఘనుల మధ్య పోటీ నిర్ణయిస్తే అది ప్రపంచయుద్ధానికే దారితీస్తుందేమో? ఎందుకంటే ప్రపంచంలో అనేక మతాలు, అనేక జాతులు, ఒకరంటే ఒకరికి పడదు. అందువల్ల ఒకరిపై ఒకరికి ద్వేషంపెరిగి, శక పురుషుడుగా, ఒకరు మా వాడంటే ఇంకొకరు మా వాడే కావాలని యుద్ధాలు చేయుటకు వెనుకాడని రోజులవి. యేసుక్రీస్తు భూమిపై సామాన్యునిగా పుట్టి, అసామాన్యునిగా జీవించునట్లు చరిత్ర సాక్ష్యమిస్తుంది. దేవుడు ఆయనపై అపారప్రేమను కనపర్చినట్లు ఆస్తికులు బైబిలునందు గల ఆయనచరిత్ర చదివి సుళువుగా గ్రహింపగలరు. దేవుని జ్ఞాన గ్రంధమైన బైబిలునందు ఆయన గూర్చి దేవుని కుమారునిగా వ్రాయబడింది. లోకంలో అనేకుల (క్రైస్తవులు) చే నమ్మబడింది. పరిశీలించి బైబిలు చదివి గ్రహించిన వారెవరైనా ఆయనను దేవుని కుమారునిగా అంగీకరించుటకు ఇష్టపడుదురు. ప్రభువైన యేసుక్రీస్తును గూర్చి బైబిలునందు వ్రాయబడిన కొన్ని వచనాలు చూసి గ్రహిస్తే ఆయన పూజార్హుడని సులువుగా గ్రహించగలం.

**నా ఇష్టమును నెరవేర్చుకొనుటకు నేను రాలేదు, నన్ను పంపినవాని (తండ్రియైన దేవుని) చిత్తము నెరవేర్చుటకే పరలోకమునుండి దిగివచ్చితిని. యెహాను,6:38.**

పై మాట యేసుక్రీస్తు భూమిపై జీవించుకాలంలో పలికినది.పలికిన మాట నెరవేర్చుకొనుటకు ఆయన చూపిన సహనం, ప్రేమ, దయ మరువరానిది. దైవత్వాన్ని మానవత్వంలో చూపిన ఘనుడాయన. దేవుని గుణగణాలను మానవుల శరీరంలో నెరవేర్చుట బహుకష్టం చూపుట మరీ కష్టం. దేవుడు అన్నిచోట్లా ఏకకాలంలో ఉండ సమర్ధుడు(సర్వాంతర్యామి) మానవుడు ఉన్నచోటనే ఉండగలవాడు. అటువంటి మానవ శరీరాన్ని ధరించిన దేవుని కుమారుడైన యేసుక్రీస్తు దేవుని ఉన్నతత్వాన్ని తన బ్రతుకుకాలంలో చూపించారు. అప్పటి ప్రజలను ఆశ్చర్య చకితులను చేశారు. ఇప్పటికిని ఆయన చరిత్ర అనేకులకు ఆశ్చర్యమే! ఇది ఎవరూ కాదనలేని జగమెరిగిన ఆధ్యాత్మిక, సామాజిక సత్యం. భూమిపై జీవించునపుడు ఆయన దేవుని యందు ఎంత భయభక్తులు కలిగి యున్నారో తెలుసుకొనుటకు ఆయన మరణాన్ని జయించిలేచిన తరువాత వ్రాయబడిన మరొక లేఖనంచూస్తే...

**శరీరధారియై యున్న దినములలో మహా రోదనముతోను, కన్నీళ్ళతోను, తన్ను మరణమునుండి రక్షింపగలవానికి (దేవునికి) ప్రార్ధనలను, యాచనలను సమర్పించి భయభక్తులు కలిగియున్నందున ఆయన (యేసుక్రీస్తు) అంగీకరింపబడెను. హెబ్రీ 5:7.**

ప్రియులారా పై వాక్యాన్ని చదివారు, ఆలోచించండి! శరీరాలతో జీవించు మానవులు దేవుని యందు భయభక్తులు కలిగి ఉంటున్నారా? మనకై మనం అలాంటి సాక్ష్యం కలిగి జీవించగలుగుతున్నామా? ఇంతవరకూ లోకంలో ఘనులెవరైనా



అలాంటి జీవిత సాక్ష్యం కలిగి ఉన్నారా అంటే చరిత్రలో ఎవరూ కనబడరు. చరిత్రలో ఘనులైన అందరూ రక్తసిక్త జీవితాలతో సంబంధాలు కలిగినవారే. అటువంటి జీవన విధానం కొంతవరకు కలిగిన వ్యక్తిగా మన దేశానికి దేవుడిచ్చిన బహుమానమే గాంధీ జీవితం. ప్రభువైన యేసుక్రీస్తుకు సాదృశ్యం. అప్పటి దినాలలో యేసుక్రీస్తు బైబిలులో వ్రాయబడినట్లు జీవించలేదు, అలా ఏ మానవుడును జీవించలేడు అన్నవారికి మనదేశంలో జన్మించి లోక ప్రసిద్ధుడైన మహాత్మాగాంధీ జీవితమే జవాబు చెప్తుంది. ఎవరైనా కుడి చెంపపై కొడితే ఎడమ చెంప చూపమని గాంధీ చెప్పినట్లు మనదేశంలో కొందరు తలస్తారు. మనదేశంలో గాంధీద్వా రా ఆమాట బహుళ ప్రాచుర్యం పొందింది. నిజానికి ఆమాట ప్రభువైన యేసుక్రీస్తు పలికినది. అటువంటి అనేకమాటలు అంటే దేవుని ప్రేమతత్వాన్ని చూపే దయగల మాటలు బైబిలునందు గలవు. మానవులకు దైవత్వాన్ని చూపే విధంగాతన బ్రతుకుకాలంలో యేసుక్రీస్తు జీవించి ఎందరికో మార్గదర్శకులైనారు. శరీర కోరిక జీవించువారు దైవతత్వమైన ఆత్మతత్వాన్ని అర్ధంచేసుకొనుట బహు కష్టం. గ్రహించువారందరూ ఆచరిస్తే ఈ లోకం పరలోకం అయ్యేది. అలా బ్రతుకుటకు అనేకులు ఇష్టపడక తమ శరీరాశలు, నేత్రాశలు, జీవపు డంబాలు, నెరవేర్చు కొనుటచే ఈ లోకం అశాంతికి గురౌతుందనుకొనుటకు సందేహపడనక్కరలేదు. **ఆత్మానుసారముగా నడుచుకొనుడి. అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. గలతీ, 5:16.**

ఆత్మయే జీవింపజేస్తుందని, ఆత్మలేకపోతే శరీరం మృతమని అదే మరణమని ఆస్తికులు ఒప్పుకుందురు. ఆత్మానుసారముగా జీవించువారు ఎలావుండాలో తెలియజేస్తూ వ్రాయబడిన వాక్యం పరిశుద్ధగ్రంధంనుండి... **మనం ఆత్మను అనుసరించి జీవించువారమైతిమా ఆత్మను అనుసరించి క్రమముగా నడుచుకొందము. ఒకరినొకరము వివాదము రేపకను, ఒకరి యందొకరము అసూయపడకను వృధాగా అతిశయ పడకను ఉందము. గలతీ, 25:26.**

పై మాటలలో గల సత్యం గ్రహిస్తే, ఆచరిస్తే మానవులు అందరూ మహనీయులే అయ్యేవారు. యేసుక్రీస్తు తన బ్రతుకుకాలంలో పై వాక్యం భావం సంపూర్ణంగా తన శరీరమందు నెరవేర్చినట్లు బైబిలు చదివి గ్రహించువారికి సుళువుగా తెలుస్తుంది. అందు కారణంచే ఆయన పూజార్హుడు. ఆయనతో ఎవరు సమానులు కాగలరు. ఎవ్వరిని మనం సమానులనుగా చేయగలం? అలోచించండి. అన్ని నామాలకంటే పై నామం ఆయనకియ్యబడిందని అనేకసార్లు చదువుతాం, వింటుంటాము, ఒప్పుకుంటాము. మరి అలా ఒప్పుకున్న క్రైస్తవులే ఆయనతో అనేకులను సమానంగా చేస్తూ వారిని పూజిస్తూ (అనేకసార్లు తలవడము, వారు మాత్రమే వీరి అవసరాలు తీర్చగలరని వారిని ఘనపరచడం, వారిని గూర్చే రోజులో ఎక్కువసార్లు పలుకడము ఇటువంటివెన్నో పూజించుట క్రిందకు వస్తాయి). ప్రభువైన యేసుక్రీస్తుతో సమానులనుగా వారికి తెలియకుండానే చేస్తున్నారు, ఆలోచించండి!

**క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను, దురాశలతోను సిలువవేసి యున్నారు. గలతీ, 5:24.** క్రైస్తవులు పైవాక్యం నెరవేర్చుటకు ఇష్టపడుచు పౌలువలే తమ శరీరాలను నలగగొట్టుకుంటూ జీవిస్తే మనల్ని బట్టి ఆయన నామం ఘనపరచబడుతుంది. అలాంటివారు ఆయనను ప్రకటిస్తూ (క్రీస్తుని నమ్మనివారికి, క్రైస్తవులకుకాదు) బయలు వెళ్ళితే ప్రపంచమంతా ఆయన నామం పూజింపబడుతుంది. పూజార్హుడు ఆయన మాత్రమే అని తలచువారు ఆయనను ప్రకటింపబద్ధులై యున్నారు. ఆయన క్రైస్తవులమైన మనకు చెయ్యమన్న 'పని' ఇదొక్కటే. ఆ పనిని మన బ్రతుకుకాలంలో సక్రమంగానెరవేర్చి ప్రభువిచ్చు 'జీతం' పొందిన వారిగా తరువాత తరాలలో గుర్తింపబడుటకు ఇష్టపడదాము. మన హృదయాలలో పూర్తిగా నిండి ఉండవలసినవారు యేసుక్రీస్తు మాత్రమే. ఆయన చేసిన కార్యం మరెవ్వరూ చేయలేనిది, **మన పాపములకు మాత్రమే కాదు సర్వలోకమునకు శాంతికరమై యున్నాడు 1యోహాను 2:2.** అందువలన ఆయన 'పూజార్హుడు'. **యేసురక్తం ప్రతిపాపమునుండి మనలను పవిత్రులునుగా చేయును. 1 యెహాను 1:7** ఆయన రక్తం వలన పవిత్రులవుతున్న మనం ఆయనతో సమానులుమా? అలా తలచుట ఎంతో ఆశ్చర్యం, మరెంతో బాధాకరం. క్రైస్తవులు ఆయనను ప్రకటిస్తూ జీవితాలను భూమిపై ముగించి ఆయన సన్నిధికిచేరుటకే పిలువబడ్డారు. ఆయన మనల్ని పిలిచిన పిలుపును గుర్తించి, గౌరవించి, నెరవేరుద్ధాం, ఆ 'పూజార్హున్ని' అందరిచే పూజించేవాని గా మలుద్దాం. ఆయన మానవాళికై చేసినకార్యాలు ప్రకటిద్ధాం! అట్లు వీలుకానివారు ప్రకటించు అనేకులకు సహకరిస్తారని నమ్ముతున్నాము. యేసుక్రీస్తు జనన, మరణ పునరుత్థానాలే సువార్త, ఆ సువార్తను ప్రకటిస్తూ మనవలే అందరూ బ్రతుకు ముగింపు తర్వాత ఆయన సన్నిధికి చేరునట్లు చేయుటే. నిన్నువలే నీ పొరుగువారిని ప్రేమించుట, నిన్నువలే నీ పొరుగువారిని ప్రేమించుమన్న ప్రభువు ఆజ్ఞనునెరవేర్చుటే, క్రైస్తవలక్ష్యం. యేసుక్రీస్తును నమ్ముట కులం, జాతి, మతం, (దేవునికి వేవీలేవు) మారుట కాదు, వారి మనసు మారుటే సుమా! అని ప్రకటించుట కు బయలు వెళ్దాము. పూజార్హున్ని మనమంతా కలిసి ప్రకటిద్ధాం కూడిరండి!

## క్రైస్తవ ఆస్తుల పరిరక్షణ కొరకు సమగ్ర చట్టం తీసుకురాబోతున్న శాసనసభా కమిటీ

**PAUL PUBLICATIONS**

Contact Cell : 9393 128865

క్రైస్తవ సాహిత్యాలు, బైబిల్ సంబంధించిన గ్రంథాలు, మేగజైన్స్, పాటల పుస్తకాలు, సాక్ష్యం పుస్తకాలు మొదలగునవి ప్రింటింగ్ మరియు మార్కెటింగ్ చేయబడును.

క్రిష్టియన్ బుక్ షాపు వారు, క్రిష్టియన్ బుక్ ఏజెంట్లు మా పుస్తకాల కొరకు సంప్రదించగలరు.

May God Bless You!

గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.

-ఎడిటర్

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

## ఎడిటోరియల్

సంపుటి:1 సంచిక:2 సెప్టెంబర్ 3, 2006



**సంఘపెద్దలకు,కాపరులకు, విశ్వాసులు,క్రైస్తవనాడు పాఠకులకు కృతజ్ఞతాభివందనములు.**

ప్రభువైన యేసుక్రీస్తు నాయందు చూపుచున్న అపారమైన ప్రేమను ఏమని వర్ణింపగలను, ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తూ సువార్తకు క్రైస్తవనాడు పత్రికను ఉపయోగించుటకు తప్ప. ప్రభువు నందు ప్రియులు దేవుని జతపనివారైన అద్దంకి రంజిత్ ఓఫీర్ మరియు ఎం.ఎ. పాల్ నన్ను పిలిచి వారి అనుభవజ్ఞానికి సంబంధించిన ఆలోచనలు, సలహాలు ఇచ్చి ప్రోత్సాహపరచిన విధానాన్ని బట్టి దేవునికి స్తోత్రములు. అపో. రంజిత్ ఓఫీర్ స్వయంగా నన్ను ఫోనులో అభినందించి పిలిచి మా గురించి తెలుసుకుని మా కొరకు, పత్రిక కొరకు, నడిపిస్తున్న విధానం కొరకు ప్రార్థించినందుకు మేము ఎంతో సంతోషించాము. ప్రభువునందు ప్రసిద్ధి చెందిన వారు మాపై చూపిన అభిమానాన్ని ఎల్లప్పుడూ నిలబెట్టుకుంటూ ప్రభువైన యేసుక్రీస్తుకు మహిమ తెచ్చే విధంగానే క్రైస్తవనాడు వుంటుందని పత్రికాముఖంగా తెలియజేసుకుంటునన్నాను. ప్రభువును ప్రేమించి ప్రకటిస్తున్న వారందరూ మాకు సమానులే. ఎవరూ ఎక్కువ, తక్కువ కారు. పత్రిక నడుపు విధానంలో మాకు ఎటువంటి పక్షపాతం లేదు. ప్రభువు నందు ప్రముఖులైన వారి అభిమానాన్ని ఎల్లప్పుడునూ మా ప్రార్థనలలో గుర్తు చేసుకుంటాము. మరిందరో ప్రముఖులను కలవాల్సి వుంది. వారిని కూడా కలిసి వారి ఆదరాభిమానాలు పొందే సమయం ప్రభువు త్వరలో దయచేస్తారని నమ్ముతున్నాను. ప్రముఖులైన వారిందరినో నేను కలవలేదని భావించక 'క్రైస్తవనాడు' మనందరి పత్రికగా భావించి మీ మీ సంఘ కార్యక్రమాల, సభల వివరాలను మాకు పంపి మన పత్రిక క్రైస్తవులకు మేలుకరమైనదిగా తీర్చిదిద్దుటకు సహకరించాలని ఆశిస్తున్నాము. విశ్వాసులందరూ ఈ విషయమై పత్రిక కొరకు ప్రార్థించండి. సంఘ పెద్దలు, కాపరులు మమ్మును గుర్తు చేసుకోవాలని, క్రీస్తుకు మహిమ తెచ్చే పత్రికగా 'క్రైస్తవనాడు' బలంగా వాడబడాలని మీ ప్రార్థనలలో గుర్తుంచుకుంటారని ఆశిస్తున్నాము. పత్రికను ఈ విధంగా మీ ముందుకు తెచ్చుటకు బిషప్ కె. జాన్ పీటర్ అన్నయ్య అందించు సహకారము మా కుటుంబం ఎప్పుడు గుర్తుంచుకొంటుంది. యేసుక్రీస్తు మాపై చూపిన కృప వలన కె. జాన్‌పీటర్ అన్నయ్య మాపై చూపిన ప్రేమ, ఆదరణ, సహకారం కొరకు మేము, నా స్నేహితులైన దేవుని జతపనివారు మా ప్రార్థనలలో వారిని గూర్చి ప్రభువుకు విజ్ఞాపన ప్రార్థనలు చేయుచున్నాము!!!

**క్రైస్తవనాడులో ప్రచురించు బైబిలుకు సంబంధించిన ప్రతి వివరణ అనంతమైన దేవుని జ్ఞానంలో కొంతమాత్రమే. మరెక్కువ తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. మీ, మా క్రైస్తవనాడులో వివరణాత్మకంగా ప్రచురించుటకు అవకాశం ఇచ్చినవారిలో మీరు ఒకరై ఉండాలనే మా ఆకాంక్ష.**

మీ అడ్వర్టైజ్‌మెంట్లు మొదలగువాటి విషయమై ఎడిటర్‌ను సంప్రదించగలరు.
**ఎడిటర్ : వై.కె. రాజు, సెల్ : 98491-34647**

# దేవుని జ్ఞానం-మానవ విజ్ఞానం

**'క్రైస్తవనాడు' ద్వారా అనేకులకు మేలు కలుగునట్లును, బైబిలులో ఎప్పుడో వ్రాయబడిన దేవుని మాటలే నేటి మానవ విజ్ఞానమని నిరూపించే చిన్ని ప్రయత్నమే 'దేవుని జ్ఞానం- మానవ విజ్ఞానం'.**

**మీరు కూడా మీకు తెలిసిన బైబిలు సంగతులు మానవ విజ్ఞానంలో సరిపోల్చుతూ వ్రాసిపంపితే తరువాయి సంచికలలో ప్రకటించగలం. మరెందుకు ఆలస్యం. త్వరపడండి, బైబిలు గొప్పతనం లోకానికి చాటుటకు మీ 'క్రైస్తవనాడు'ను వేదికగా ఉపయోగించుకోండి.**

మీరు కూడా మీకు తెలిసిన బైబిలు సంగతులు మానవ విజ్ఞానంతో సరిపోల్చుతూ వ్రాసి పంపితే తరువాతి సంచికలలో ప్రకటించగలం. మరెందు కాలశ్యం! త్వరపడి బైబిలు శ్రేష్టత్వం లోకానికి ప్రకటించుటకు మీ (మా) క్రైస్తవనాడును వేదికగా ఉపయోగించుకోండి.

1. పూర్వదినాలలో భూమి కదలదని అనుకునేవారనే సంగతి మనకు తెలుసు. భూమి కదులుతుందని మనం తెలియజేసిన శాస్త్రవేత్త నికోలస్ కోపర్నికస్ (క్రీ.శ.1543). అప్పటి నుంచి లోకులు భూమి కదులుతుందని నమ్మారు. శాస్త్రవేత్తలు ఏమి చెప్పినా అందరూ చూడకయే నమ్ముతారు. మరి బైబిలు నందు దేవుడు వ్రాయించిన మాట ఎప్పటిది? క్రీ.పూ. సుమారు 1800 సంవత్సరం క్రితముది. **భూమిని దాని స్థానంలో నుంచి కదిలించువాడు ఆయనే (యోబు 9:6).**

ఇంకొక వివరణ చూడండి...

అలా కదులుతున్న భూమికి సరహద్దులున్నవని, ఆ హద్దులందే వుండుటవలన కాలములు కలుగుచున్నవని, భూమి ఆయన ఆజ్ఞను మీరుట లేదని, కాలాలు మారుటవలన మనకు తెలుసు. అటువంటి జ్ఞానం మానవుల ఊహలలో నుంచి రాగలదా? ఎవరైనా ఊహించి చెప్పగలరా? అసాధ్యం. మానవులెవరూ తమకు అతీతమైన సంగతులు చెప్పలేరు అని ఈనాటి విజ్ఞానం వలన తెలుసుకున్నాము. బైబిలునందు ఆనాటి మాట అనగా ఆసాపు కీర్తన క్రీ.పూ. సుమారు 800 సంవత్సరాల క్రితముది. ఇప్పుడు చదవండి...

**భూమికి సరిహద్దులను నియమించినవాడవు నీవే. వేసవి కాలము, చలికాలము నీవే కలుగజేసితివి (కీర్తన 74:17)**

పై మాట ఎంత ఆశ్చర్యం కలిగిస్తుందో ఆలోచించు వారికి తెలుస్తుంది. అనంత దేవుని జ్ఞానం పొందిన (బైబిలుద్వారా) మనం ఎంతో ధన్యులము. ఆ ధన్యతను లోకానికి చాటుదాం!

2. శాస్త్రవేత్తలు మిలుటెన్ కోవిచ్ క్రీ.శ.1910లో, జాక్వెస్ లస్కర్ క్రీ.శ.1990లో భూమిపై రుతువులు ఏర్పడేందుకు కారణం చంద్రుడు లోకానికి తెలియజేసారు.

దేవుడు వ్రాయించిన మాట క్రీ.పూ. సుమారు 800 సంవత్సరాల క్రితం దావీదు పలికినది.

**రుతువులను తెలుపుటకై ఆయన చంద్రుని నియమించెను (కీర్త 104:19)**

అలాగే చంద్రుని గూర్చి శాస్త్రవేత్తలు లోకానికి తెలియజేసిన మరొక సత్యం చంద్రుడు స్వయంగా ప్రకాశింలేదు. సూర్యుని వెలుగును గ్రహించి రాత్రి వేళల్లో మనకు వెన్నెల ఇస్తున్నట్లు తెలిపారు. దీనిని గురించి కూడా బైబిలు నందు దేవుడు మనకోసం వ్రాయించాడా అని సందేహం మనకు వస్తే దేవుడు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్ నందు వ్రాయించని గొప్ప సంగతి కాని, గొప్పమాటగాని ఈ లోకంలో ఏదీ లేదు. బైబిలు కలిగి పరిశోధించినవారు ధన్యులు. అది దేవుని జ్ఞానమే కాని మానవులు ఊహించి వ్రాయలేదని ఒప్పుకుందురు.

ఆయన దృష్టికి చంద్రుడు కాంతిగలవాడు కాడు (యోబు 25:5) క్రీ.పూ. సుమారు 1800 సంవత్సరాల క్రితమే చంద్రుడు ప్రకాశకుడు (కాంతికలవాడు) కాడని దేవుడు చెప్పిన మాట మీరు చూసారు. సూర్యునికి చీకటి కమ్మితే వెలుగు ఉండదు కాబట్టి వెలుగును గ్రహించి ప్రకాశించే చంద్రుడు కాంతిహీనుడైపోతాడు అని నేటి విజ్ఞానం మనకు తెలియజేసింది. పైన మీరు చదవిన దేవుని వాక్యం ఎందుకు అలా వుందని లేఖనాలు పరిశోధిస్తే

**చీకటి సూర్యుని కమ్మును, చంద్రుడు తన కాంతిని ఇయ్యడు (మార్కు 13:24)** ప్రభువైన యేసుక్రీస్తు నేటికి సుమారు 1973 సంవత్సరాల క్రితం శరీరధారిగా బ్రతుకుకాలంలో పలికినది. ఆయన ఎలా చెప్పగలిగారు? ఆలోచించండి. ఇది లోకుల కన్నులకు ఆశ్చర్యం. దేవుడు తన పరిశుద్ధ ప్రవక్తల ద్వారా వ్రాయించిన గ్రంథంలోని మాటలివి. వాటిని ఆత్మ రూపాన వున్న ప్రభువే చెప్పినట్లు వ్రాయబడింది. ఆ మాటలు నేటికినీ మరేనాటికినీ ఎవరూ కొట్టివేయలేనివి. దేవుడు తన జ్ఞానం అనంతమైనదని మనుష్యులు నమ్మునట్లు చేయుటకు మాత్రమే మానవులకు అబేధ్యమైన సంగతులు తెలుసుకోగలుగుటకు అవకాశం కల్పిస్తున్నారు. అనేక ప్రయోగాలు చేసి మానవులు తెలుసుకుంటున్న మానవ విజ్ఞానం దేవుని అనంత జ్ఞానంలో కొంత మాత్రమే. ప్రియులారా మన పిల్లలకు బైబిలు గ్రంథ విశిష్టతను తెలియజేయువారమై వుండుట, బైబిలు సంగతులు చర్చించుట ఎంతో మేలుకరంగా ఉంటుందనుటలో ఎటువంటి సందేహమక్కరలేదు.

**ప్రియులారా భవిష్యత్తులో మానవులు ఎలా ఉంటారు, ఏమి చేస్తారు అని మానవ మాత్రులెవ్వరూ చెప్పలేరు. ఇది కాదనలేని నిజం. భవిష్యత్తు చెప్పగలవాడు దేవుడే అని ఆస్తికులు (దేవుని నమ్మినవారు) నమ్ముట తప్పుకాదు సుమా. పరిశుద్ధ గ్రంథమైన బైబిలు ద్వారా భవిష్యత్తు చెప్పిన దేవుడు మానవులచే ఎల్లవేళలా పూజార్హుడు. పరిశుద్ధ గ్రంథములో ఇటువంటి అనేక దేవుని మాట లు కలవు. మీ క్రైస్తవనాడు వాటి ని ధారావాహికంగా ప్రచురిస్తుంది. మీకు తెలిసినవి మీరు కూడా పంపి సహకరించండి. అనేకులకు మేలుకరంగా బైబిలు యొక్కఔన్నత్యాన్ని లోకానికి తెలియజేయు వారిలో మీరూ ఒకరవ్వండి.**

## జరిగిన కార్యక్రమములు

**1. ప్రార్థన మరియు సువార్త పండుగలు**

అక్టోబర్ 4,5,6 తేదీలలో గెత్సమనే ప్రార్థనా మందిరం ఈస్ట్ పాయింట్ కోలనీ విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమములలో 5వ తేదీ సాయంత్రం **ఎం.ఎస్. చక్రధర్ రెడ్డి** ముందుగా తన సాక్ష్యాన్ని కొంత వివరణతో ఇచ్చిన తరువాత బైబిల్‌లోని నుంచి తప్పిపోయిన కుమారుడు గూర్చి వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమములలో **వి.డి. జార్జి** పాల్గొన్నారు. సంఘ కాపరి **కె.కె. రావు** ఆధ్వర్యంలో జరిగిన వందన సమర్పణాశీర్వాదాలతో కార్యక్రమం ముగిసింది.

☆☆☆

**2. బైబిల్ సొసైటీ వారోత్సవాలు – సత్యసందేశాలు**

అక్టోబర్ 13,14,15 తేదీన **సత్య సందేశాలు** విశాఖపట్నం బీచ్‌రోడ్డు **వై.ఎం.సి.ఎ** ఆవరణలో జరిగిన కార్యక్రమంలో 13-10-2006 సాయంత్రం పాస్టర్ **యు. సొలోమోను** దేవుడు చేసిన సృష్టి యొక్క గొప్ప కార్యములను గూర్చి వివరణ ఇచ్చారు. తరువాత పాస్టరు **ఐ.ఎస్. బెన్‌హర్ బాబు** యేసుక్రీస్తు యొక్క ప్రేమ ఎటువంటిదో కొంత ప్రేమ అనుబంధాల గూర్చి వివరణ ఇచ్చారు. ఆశీర్వాదంతో కార్యక్రమం ముగిసింది.

☆☆☆

**3. సెంట్రల్ కమిటీ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రారంభం**

తే.12-10-2006ది గురువారం ఉదయం 9 గంటలకు ఎన్.ఎ.డి కొత్తరోడ్డునందు వున్న యునైటెడ్ క్రైస్ట్ చర్చ్‌లో **రెవ.విన్సెంట్ జకర్యా** నాయకత్వములో సి.సి.డబ్ల్యు.ఎ ప్రారంభోత్సవ సభ **డా. రెవ. శ్యాంసన్** చైర్మన్‌గాను, **డా. రెవ. యేసుపాదం** దినవృత్తాంతములో నుంచి దావీదు యొక్క జీవిత విశేషమును ఉదహరిస్తూ దేవున్ని ఎల్లప్పుడూ మహిమపర్చుటకై సమస్తము చేసెనని తన ప్రసంగములో వివరించిది. వేదికపై **రెవ. ఎం.ఎ. పాల్, డా. రెవ. ఎన్. కృపారావు** ఇంకనూ అనేక దైవజనులు ప్రసంగించిరి. గాజువాడ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ **రాజు** వందన సమర్పణతో సభ ముగించబడినది. **సెంట్రల్ కమిటీ**ని సీనియర్ దైవజనుల చేత ప్రమాణము చేయించి అభిషేకించిరి.

☆☆☆

4. తే.19-10-2006ది గురువారం ఉదయం 9 గంటలకు సి.బి.ఎం కాంపౌండులోనున్న **యూనియన్ చాపెల్ చర్చిలో భారత రివైవల్ ప్రేయర్ మూమెంట్** ఆధ్వర్యములో బిషప్ **కె.ఆర్.సింగ్** నాయకత్వములో 2007లో జూన్ 27వ తేదీన ప్రేయర్‌దేనుద్దేశించి సభ జరుగును. దీనిలో రాష్ట్రములోనుంచి ఇతర ప్రాంతాల నుంచి దైవజనులు పాల్గొనెదరు.





రండి! పాల్గొనండి!! ఆశీర్వాదములు పొందండి!!!

"నేను సర్వజనుల మీద నా ఆత్మను కుమ్మరింతును" -యోవేలు 2:28

# యేసుక్రీస్తు సువార్త స్వస్థత సభలు



**ఎ. ఓబద్యా** (సువార్తికులు)
మరియు
**యేసే మార్గం పరిచర్య డైరెక్టర్**

**సమయం - తేదీ**
**2006 నవంబర్ 7 (మంగళవారం)**
**ఉదయం 9 గం. నుండి 1 గం. వరకు**
**స్థలం**
**యేసే మార్గం పరిచర్య**
**రామచంద్రపురం, సబ్బవరం రోడ్**
**కొత్తవలస**

ప్రసంగీకులు
**పరిశుద్ధాత్మ అభిషేకం గల దైవజనులు ప్రసంగించెదరు**
క్వయర్
**సిస్టర్ ఎ. ఎస్తేర్ రాణి & టీమ్**

**యేసే మార్గం పరిచర్య**
డైరెక్టర్ **ఎ. ఓబద్యా,** సువార్తికులు
లక్ష్మీనగర్, కిషోర్ లే-అవుట్, చిన ముషిడివాడ,
పెందుర్తి, విశాఖపట్నం-531 173
సెల్ : 99851 32140
వివరాలకు : 99851 32140, 99491 49012,
0891 6590680

రోగుల కొరకు, సమస్యలో ఉన్నవారి కొరకు ప్రత్యేకమైన ప్రార్థనలు చేయబడును.

భోజనం వసతి కలదు

ప్రారంభోత్సవ కార్యక్రమాలకు, మీటింగులకు,
సన్మానసభలకు
కావలసిన బ్యానర్స్, బోర్డుల కొరకు
సంప్రదించండి:

వై.కె.రాజు,
**జె.సి. అమృత ఆర్ట్స్**
**ద్వారకానగర్ & నక్కవానిపాలెం**
**ఫోన్ : 98491 34647**
**9393121588,**
**9866113513**


## 'క్రైస్తవనాడు' ద్వారా ఆధ్యాత్మిక లేక సామాజికంగా మీరేమైనా చెప్పాలన్నా మరియు సువార్త సభల ప్రకటనలకై ప్రాంతాల వారీగా సంప్రదించవలసిన జతపనివారు

**వై.కె.రాజు,** 9849134647, 0891-6575527(రె)
**పాస్టర్ జె.స్టీవెన్,** 9848709352, ఆరిలోవ, విశాఖ
**పాస్టర్ బి.ఎలీషా,** 0891-2601021, మధురవాడ
**డి. ఐజక్,** ఆరిలోవ కాలనీ, విశాఖ
**పాస్టర్ ఎం.భాస్కర్,** కడప, 9866368503

**పాస్టర్ వి. ప్రసాద్‌పాల్,** అగనంపూడి, విశాఖ, 9396863828
**జె.సుందరబాబు,** 0891-6943095 పాతగాజువాక
**కె.నిత్యానందం,** పాలఖండ్యాం, శ్రీకాకుళం
**పి. గమలీయేలు,** చంద్రయ్యపేట, శ్రీకాకుళం
**కె. మరియరాజు,మేరీ కుమారి,** విజయవాడ98483-17653,9866282900

**పాస్టర్ వరప్రసాద్,** 9849939375, విజయనగరం
**ఎం.మోహన్‌పాల్,** 9949704202, పార్వతీపురం
**కె.సామ్యూల్‌రాజు,** 9393261632, తూ.గో.జిల్లా
**ఆర్.చందరరావు, ఈశ్వరమ్మ** పొందూరు, శ్రీకాకుళం
**డానియేలు,** అరకు; **సామ్యేలు,** డముకు, ఈతమానువలస
**పాస్టర్ ఎన్.బి.అనుగ్రహం,** ఆర్.కె.పురం, విశాఖ, 9247279195

**గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**



# చాకిరేవు



- ఎడిటర్

# దేవుడే యజమాని

**"మీరు దేవునికిని, సిరికిని దాసు లుగా ఉండనేరరు" మత్తయి,6:24**

ప్రభువునందు ప్రియులకు యేసుక్రీస్తు పలికిన మాటగా బైబిలు నందున్న పై వచనాన్ని మనం గ్రహించుకుందాము. దేవునితో సమానులెవరైనా ఉన్నారా, ఉండగలరా? అని ఆలోచిస్తే మనమైతే ఎవ్వరినీ ఆయనతో సమాను లుగా చేయుటకు సాహసించలేము కాబట్టి లేరని, ఉండబోరని ఖచ్చితంగా చెబుతాం. మరి యేసుక్రీస్తు ప్రభువే స్వయంగా దేవునితో సిరిని (ధనాన్ని)సమానంగా చేసి మాట్లాడిన వచనాన్ని మీరు పైన చదివారు. సిరిని కూడా ఒక యజమానుడని ఆయన సంభోదించారు. మన బ్రతుకు కాలంలో మనకు ఇద్దరు యజమానులున్నారని ప్రభువు చెప్పుట వలన తెలిసింది, మనము కాదనలే ము. ఇప్పుడు ఆలోచిద్దాం, మనం ఏ యజమానుని క్రింద ఉన్నామో? మన బ్రతుకు కాలంలో ఏ యజమానుని గూర్చి అధికంగా ఆలోచిస్తున్నామో? ఏ యజమాని మన జీవితాలను శాసిస్తున్నాడో ఆలోచించండి! ప్రొద్దున్న లేచిన దగ్గర నుండి రాత్రి పడుకునే వరకు మన ఆలోచనలు ఎవ్వరిచుట్టూ తిరుగుచున్నాయే మనకై మనం పరీక్షిం చుకుందాము! అలా పరీక్షించుకొని మన జీవితాలను దేవుడనే యజమాని వైపు త్రిప్పుకొనుట మేలు. దేవునికి అసాధ్యమైనది ఏమీ లేదని మనందర కును తెలిసిన మొదటి మూలపాఠా లలో ఒక వచనం. ఆయన తన ఒక వచనం. ఆయన తన కుమారుని ద్వారా లోకాన్ని రక్షించెను. యేసుక్రీస్తు దేవుని గొప్పతనం, శక్తిని, ప్రేమను, త్యాగాన్ని తన బ్రతుకుకాలంలో చూపించి, దైవత్వము యొక్క "సర్వ పరిపూర్ణత" శరీరాకారముగా క్రీస్తునందు నివసించె నని వ్రాయబడిన వచన గొప్పదనాన్ని లోకానికి చాటిచూపారు. ఇది ఎవరూ కాదనలేని నిజం. అందుకారణంచే లోకములో ఉన్నవాటంతటిని (శరీరాశ, నేత్రాశ, జీవపుడంబము) జయించి "జయశాలి" గా ప్రపంచాన్ని తన క్రీస్తుశకం ద్వారా పరిపాలిస్తున్నారు. కానీ ఆయనను నమ్మిన మనం ఆ దేవునికి దాసులుగా ఉంటున్నామా? లేక లోకాధికారానికి (సిరికి) దాసులుగా ఉంటున్నా మా? ఆలోచించుకుని సరిచేసుకుందాం. ప్రభువైన యేసుక్రీస్తు లోకమును జయించి యున్నానని పలికిన మాట మనందరి జీవితాలకు ఆదరణ కలిగించేది. నమ్మి ఆచరించవలసిన గొప్పమాట. లోకాన్ని జయిం చిన వానిని కలిగి యున్నామని చెప్పు కునే మనలో "అనేకులు" కలిగియున్న ది ఎవరిని? దేవునినా? సిరినా? ఆయన తన మూడున్నర సం॥కాలంలో చేసిన దేవుని సువార్తాపరిచర్య యావత్తు ప్రపంచంలో విలసిల్లి ఈనాడు మనందరకును తెలియబడిం ది. ఎంత గొప్ప జీవితం? ఎంతగొప్ప త్యాగం?ఆయన దేవుని కొరకు చేసారో మీరు ఆలోచించాలనే ఈ వ్యాసం మీ కోసం ప్రేమతో వ్రాయబడింది. మరి మన జీవితాలలో ప్రభువును తెలుసు కుని ఎన్నాళ్ళు అయింది, ఎన్నాళ్లు ఆయన గూర్చి మనం తెలియ జేయ కుండా ఉంటాము? ఆయనను గూర్చి, తండ్రియైన దేవుని గూర్చియు మరింకె ప్పుడు తెలియజేస్తాం? అనేకుల జీవితాలలో ఎన్నో సంవత్సరాలు గడిచిపోయి ఉంటాయి. సువార్త (క్రీస్తు జనన, మరణ, పునరుత్థానములు) తెలియని అనేకులకు ఎప్పుడు ప్రకటిస్తారు? మూడున్నర సంవత్సరాలు ప్రభువు చేసిన సువార్త ప్రపంచాన్ని ఎంతగానో ప్రభావితం చేసిందని నేను ఈనాడు మీకు చెప్పనక్కరలేదు. మరి ముఖ్యంగా మీ జీవితాలలో ఎన్ని సంవత్సరాలు ప్రభువునందు గడిచాయో, ఎన్ని సం॥లు ఆయనను యజమానుని కాడి బహు చెడ్డది సుమా! ఎందరో దానిని ఆశ్రయించి తన జీవితాలను తామే ఇహమందు నాశనం చేసుకుని పరలోకానికి వెళ్ళుటకు మార్గం లేకుం డా చేసుకుంటున్నారు. క్రైస్తవులు (బైబిలు తెలిసినవారు) అలా కారాదనే ఆ పరమ తండ్రి మనపై ప్రేమతో వ్రాయించిన లేఖనాలే మనం సాక్ష్యం పలుకుతున్నాము. లేఖనాలు పలికే సాక్ష్యం మనందరను పరలోకం చేర్చేదిగా ఉండాలి. లేకపోతే అవే సాక్ష్యం పలుకుట వలన వాటికి వ్యతి రేకులమై నరకానికి త్రోయబడతా ము. వాటి సాక్ష్యం అంతటి బలమైనదని గ్రహించుకుందాము. దేవుడు మన సాక్ష్యాలను లక్ష్యపెట్టరు. లేఖన సాక్ష్యాన్నిబట్టి తీర్పుపొంది మనందరము, మనమేకాదు సర్వ లోకము మనచే ప్రకటింపబడు సువార్త వలన రక్షింపబడునట్లు మన జీవితా లను మలచుకొందాము. అటువంటి జీవితాలకు **"దేవుడే యజమానుడై"** సదాకాలము తోడైయుండి నడిపిం చును గాక! -ఆమేన్ (అట్లవునుగాక).

# దేవుని కోపము

మన రక్షకుడును, ప్రభువైన క్రీస్తు శుభ నామమున "క్రైస్తవనాడు" పత్రిక చదువుచున్న మీ అందరికి వందనములు. గత సంచికలో దేవుడు ప్రేమను గూర్చి ఆయనను ప్రేమించువారు. ఆయన పనిని చేయవలసిన బాధ్యతను గూర్చి తెలుసుకొని యున్నాము.

ఇప్పుడు ఆయన కోపమును గూర్చి కొంత తెలుసుకుందాము. బైబిలు గ్రంధమునందు **ఆయన ప్రతిదినము కోపపడు దేవుడు (కీర్తన 7. 11)** అని వ్రాయబడియున్నది. అనేకులకు ఆయన ప్రేమను గూర్చి మాత్రమే తెలుసు, అందుకే ఆయనను ప్రేమా స్వరూపుడు, కరుణామయుడు, దయామయుడు, ప్రేమామయుడు, ఇంకా అనక పేర్లతో ప్రార్థిస్తున్నారు. ఇవి అన్నియూ నిజమే కాని ఆయన ప్రేమగలవాడు మాత్రమేగాక, పరిశుద్ధుడును, నీతిమంతుడునై యున్నాడు. ఇట్టి దేవుడై యుండుటచే ఆయన అపరిశుద్ధమైన దానిని, దుర్మార్గతను సహించలేక దానిని ఖండించి శిక్షించును. దేవునియందుండు ఈ లక్షణమునే కోపము లేక ఉగ్రత అని బైబిలునందు తెలియజేయబడియున్నది. ఆయన కోపాన్ని గూర్చి తెలుసు. కొనకపోతే నష్టపోయేది మనమే. ఇప్పటికే అనేకులు నష్టపోతూ ఉన్నారు, కూడా.. "నరుని కోపము దేవుని నీతిని నెరవేర్చదు అనగా దేవుని కోపము ఆయన నీతిని నెరవేరుస్తుందని తెలియుచున్నది. ఇంతకు ఆయన కోపపడేది ఎందుకు? అనగా- ఆయన నీతిని నెరవేర్చుకొనుటకు, అంటే నరులు నీతి నిజాయితీ తప్పినప్పుడు వారిని నీతిమార్గంలో నడిపించుటకు ఆయన కోపపడును. ఈ విషయమై లోతుగా ఆలోచిస్తే ఆయన మనలను ప్రేమిస్తున్నందుకే అని అర్ధమౌతుంది! అందుకే బైబిలు నందు దేవుడు తాను ప్రేమించిన వారిని శిక్షించి గద్దించు చున్నాడనియు (ప్రకటన,3:19) అది మన మేలు కొరకే అని తెలియజేయబడినది. **(హెబ్రీ 12:5.11) ఆయన మన దోషములనుబట్టి మనము నశించకూడదని మనకు మేలు కలుగుటకే చిన్నగా శిక్షించి, దీర్ఘశాంతము చూపుచున్నాడు. కీర్తన 103: 8,11, యెహెజ్కేలు 18:23, 30,33, 2వ పేతురు 3:9.** ఆయన ఈ విధముగా క్షమించి దీర్ఘశాంతము చూపి చిన్నచిన్న శిక్షలతో వదిలినప్పటికి మార్పు చెందని యెడల ఆయన కోపము త్వరగా రగులుకొనును. ఉదాహరణ ఆయన అత్యంత ప్రియమైన వారినిగా ఎన్నుకున్న ఇశ్రాయేలీయుల పై అనేకసార్లు కోపించి, శిక్షించినట్లు బైబిలు సాక్ష్యమిస్తున్నది.

దేవునియొక్క నీతి, న్యాయములకు వ్యతిరేకముగా జీవించే మనుష్యులపై ఆయన కోపము పరలోకమునుండి దిగివచ్చును. (రోమా, 1:18) దేవుడు తిరుగబడినవారిని, ఎంత సమయమిచ్చినను మార్పు చెందని వారిని కఠినముగా శిక్షిస్తారు. **అయినను మార్పు చెందని యెడల, దేవుడే వారిని భ్రష్టమనస్సుకు, శాతానుకు అప్పగించును. (కీర్తన, 81 :11,12, రోమా 1:18, 24)**

**సాధారణ శిక్షలకు కూడా లొంగని యెడల చివరిగా మరణమునకు అప్పగించును (కీర్తన 7:12,సామె 15: 10)** నోవహు కాలంలో నోవహు తప్ప ప్రజలందరు దేవునికి అవిధేయులుగా మారిపోయిరి గనుక ఆయన వారికి సువార్తను నోవాహు ద్వారా అందించిననూ మార్పు చెందనందువలన జలప్రళయము ద్వారా నాశనము చేసెను. (ఆది, 6:11.13, 2వ పేతురు, 3:6) ఇలాంటి చరిత్ర కార్యము మనకు బుద్ధి కలుగుటకే బైబిలు గ్రంధమునందు వ్రాయబడెను. (కొరి 10: 5,12) దేవుని కోపము ఎంత కఠనముగా ఉన్నను అది న్యాయమైనదేనని మనము గుర్తించవలయును (న్యాయాధిపతులు 13 :1, 2:12-14, 3:12-14). పాపములు లయపరుచుటకును, నీతిని స్థిరపరచుటకును ఆయన తన కోపమును బయలు పరచునుగాని, ఊరకనే ఆయన కోపపడరు.

**ఆయన కోపము నిముష మాత్రముండును. (కీర్తన, 30:5)** ఆయన మనలను శిక్షించాలంటే గంటలు, రోజులు అవసరం లేదు. ఒక్క నిముషంలో ఆయన ఏదైన చేయగలరు. ఉదా : నోవాహు జలప్రళయం, నయమానుకు కుష్టురోగం పోవుట, గెహాజీకి కుష్టిరోగం రావడానికి, అననీయ, సఫీరాలు, మరణించడానికి ఒక్క క్షణమే. దేవుడు హెచ్చించునపుడు మన తప్పిదములకు పశ్చాత్తాపపడి జీవితాలను సరిచేసుకుంటే ఆయన క్షమించి, దీవించును. ఉదా: నీనెవె పట్టణ ప్రజలు (యోనా 3:10, యిర్మీయా 18: 8) దేవుడు ప్రేమాస్వరూపి (యెహాను 4:8) అని ప్రేమ నిమిత్తమే పత్రికలు వ్రాసిన యోహాను భక్తుడు యేసుక్రీస్తు నందు విశ్వాసము ఉంచని వారిమీద ఆయన ఉగ్రత నిలిచియుండునని (యెహాను 3:36) తెలియజేసెను.

యేసుక్రీస్తు ద్వారా పాత నిబంధన శిక్షలు తీసి వేయబడి యున్నవని వ్రాసిన (హెబ్రీ, 12 :18,24) పౌలుగారే ఆయన దహించు అగ్నియై యున్నాడని కూడా వ్రాసెను. (హెబ్రీ - 12 :29) పౌలు భక్తుడు రెండు రకాలైన దేవుని చిత్తాన్ని సంఘానికి బయలుపరచెను. (1కొరిం,4: 21) తాను శత్రువులను ప్రేమించి మనలను ఆలాగే చేయమన్న ప్రభువే మందిరములో జరుగుచున్న అక్రమ క్రియలవలన కోపించునట్లు చూడగలము. (యెహాను,2:13,16) పైన పేర్కొన్న సందర్భాలను బట్టి మనము దేవుని ప్రేమనే గాక కోపాన్ని కూడా గుర్తించి జీవించుదాము.

"క్రైస్తవనాడు" పత్రికను నానాటికి అభివృద్ధి పథంలో నడిపించుటకు ప్రోత్సహించి, సహకరిస్తున్న పాఠకులైన మీకు పత్రిక తరపున ప్రత్యేక వందనములు. ఇంతమంచి ఆత్మీయ పరిచర్యలో పాలిభాగస్థులై యుండుటకు మనకు అవకాశము కల్పించిన దేవునికి మన రక్షకుడైన యేసుక్రీస్తు నామములో కృతజ్ఞతా వందనములు తెలియజేస్తూ, మిమ్మును, మీ కుటుంబాలను ప్రభువు సదాకాలము దీవించాలని ప్రార్థిస్తున్నాను.

**- పాస్టర్, జె. స్టీవెన్**

## యవ్వనలోకమా అందుకో యేసుని హస్తం

పాలపొంగులాంటి యవ్వన జీవితం
పాప పంకిలంలో యిగిరి పోవటం ఎంత అమానుషం!
శారీరకంగా కోరికలు ఆత్మీయంగా హెచ్చరికలు
అయినా ఆగని తలంపులు
భౌతికంగా నలిగిపోతున్న మనుషులు
ఆధ్యాత్మికంగా దిగజారిపోతున్న యువకులు
అబ్బాయిల వైపు అమ్మాయిల చూపులు
అమ్మాయిలవైపు అబ్బాయిల చూపులు
చూపుల్లో తేడాలు తేడాల్లో గొడవలు
గొడవల్లో గాయాలు గాయాల్లో మరణాలు
వయసుకు మించిన ఆలోచనలు శక్తికి మించిన ఆశలు
పెద్దలు వద్దన్నా వినని యవనస్తుల మనస్తత్వాలు
పేజీలు పేజీలు అర్థంలేని ఉత్తరాలు
దస్తావేజుల్లా ప్రేమ పత్రాలు
పెద్దల హృదయాలు బద్ధలయ్యే పరిస్థితులు
ఎంత చెప్పినా తీరవు తీరానికి చేరవు
రాత్రనక పగలనక శ్రమించి సంపాదించే తల్లిదండ్రులు
పగలనక రాత్రనక మత్తు సేవించే తనయులు
తల్లనక చెల్లెనక ప్రవర్తించే యువకులు
అన్ననక తమ్ముడనక మోహించే యువతులు
కామంతో నిండిన కళ్ళు, కఠినంగా మారుతోన్న ఒళ్లు
కలహాలతో కామ వ్యామోహాలతోనే సమాజానికి పడుతోంది కుళ్ళు
మల్లెపువ్వుల్లాంటి యవన జీవితం ముళ్ళకంపల పాలవుతోంది
కొండలను పిండి చేయగలిగే యవ్వనం మోడుబారి బండలా ఎండిపోతోంది
డ్రస్సుల మార్పుల్లో అడ్రస్సులు పోగొట్టుకుంటూ
ఫ్యాషన్ పేరుతో వేషాలు మార్చుకుంటూ
దేవుడిచ్చిన సొగసును కోల్పోయి, పాపంలో పడిపోయి
దయ్యాల్లా మారి దైవాగ్రహానికి గురయి
నాశనకరమైన నిత్య నరకాగ్నిలో పడిపోతోందీయవ్వనలోకం
అందుకే - కలువరి సిలువలో కారింది యవ్వనరక్తం
అదే యేసుక్రీస్తు పరిశుద్ధమైన రక్తం
అదే పాప ప్రక్షాళన కొరకైన రక్షణ సాధనం- ఓ నేస్తం అందుకో యేసుని హస్తం.

**- పాస్టర్ మాదం భాస్కర్, కడపజిల్లా.**

# బైబిల్ ప్రాముఖ్యత

*(గత సంచిక తరువాయి)*

దేవుని మాట విని గ్రహించి, జవాబు చెప్పి, పాటించే జ్ఞానం, స్వాతంత్ర్యం భూమిపై మానవులకు మాత్రమే ఉంది. అందువల్ల ఆయన మానవులకు తన ఉనికిని కనపర్చుకుంటారని సులువుగా గ్రహించగలం, మానవులు ఆయన తనకు పిల్లలుగా కాబట్టి. ఆయన ఉనికిని మానవులకే తెలియజేసుకుంటారు. మనకు ఆయనను గురించి తెలియజేయు గ్రంథం బైబిలు అని నమ్ముట, నమ్మి అనేకులకు తెలియజేయుట క్రైస్తవుల ధర్మం. వారిలో వినేవారు వింటారు, గ్రహించేవారు గ్రహిస్తారు, ఆలోచించేవారు ఆలోచిస్తారు. పరిశోధించేవారు పరిశోధిస్తారు. బైబిలు మతాన్ని మారమని ప్రకటించదు. అది దేవుని దగ్గరకు మనం చేరే మార్గాన్ని తెలియజేస్తుంది. దేవునికి మతమేమిటి? కులమేమిటి? సర్వలోక ప్రజలు ఆయన పిల్లలే! ఆయన ప్రేమతో మనలను తనకు పిల్లలు గా భూమిపై చేశారు. మనమంతా ఒకే కులం, లోకులం, లోకంలో వున్నవారము. మనపై ఆయనకు గల ఉద్ధేశ్యాన్ని తెలియజేసిన గ్రంథమే బైబిలు. బైబిలునందు గల 66 పుస్తకాలు నానా సమయాల్లో కొన్ని వందల సంవత్సరాల తేడాతో వ్రాయబడినను, అవి అన్నియూ ఒకే విధమైన జ్ఞానాన్ని ప్రకటించుట బైబిలు చదివి వారికి కనబడే అక్షర సత్యం. ఆరోజుల్లో టెలిఫోన్‌లు, సెల్‌ఫోన్‌లు లేనేలేవు. వారు లేఖనాలు ఊహించి చెప్పారని అందామా అంటే అవి తరువాత తరాల్లో కూడా అత్యున్నతంగానే వున్నాయి. ఇప్పటివరకు కూడా బైబిలు నందలి లేఖనాలు ఉన్నతంగానే కనబడతాయి. అందుకారణంగా అవి మానవజ్ఞానం చే రాయబడినవని తలంచరాదు. బైబిలు నందు కొన్ని మాటలు పరిశీలిద్దాం. ముందుగా దేవుని గూర్చి వ్రాయబడిన దేవుని మాటగా గల వచనం.

**– యెహోవా (ఉన్నవాడు లేక మనందరకు తండ్రి) ఉత్తముడని రుచిచూచి తెలుసుకొనుడి.** (కీర్తన 34:8) దేవుడు ఎంత ఉత్తముడో తెలియజేయు టకు పై మాటే నిదర్శనం. భూమిపై జీవించు ఏ మానవుడును అలా తాను ఉత్తముడనని పలుకలేదు. పలికినా వారు ఉత్తములా? కారా? అని నిరూపించుట సులువు. ఎవరునూ జీవించు కాలంలో ఉత్తములుగా నిరూపించబడలేరు. ఎక్కడైనా, ఎప్పుడైనా




పొరపాటు చేస్తారు. అది సహజం కూడా. దేవుడు మనలాంటివాడు కాదు. ఆయన సృష్టించినవన్నియు వాటి ధర్మాలను అవి పాటిస్తూ ఆయనను మహిమ పరుస్తున్నాయి. ఆయన మాట వింటున్నాయి. దేవుడు మానవులను స్వతంత్రులను గా చేసినట్లు బైబిలు నందు వ్రాయబడింది. మానవులు మాత్రమే ఆయన మాటలు వినకున్నా రని సృష్టి అంతా ఆయన మాట వింటుందని సుళువుగా గ్రహించగలం. మనం అలా అగుటకు గల కారణంఆయన స్వరూపంలోఆయన పోలిక చొప్పున మనలను చేయుటే! సృష్టి ఆయన చిత్తాన్ని నెరవేరుస్తూ ఆశీర్వదింపబడుతుం ది. మానవులు త్రోవ తప్పి ఆశీర్వాదాలు కోల్పోతున్నారు. జీవితాలను పాడుచేసుకొనుటకు వేగిరపడుతున్నారు. ఒకరిపై ఒకరికి ప్రేమ సన్నగిల్లుతుంది. జీవితాలను అల్లకల్లోలం చేసే మానసిక ఒత్తిడులకు లోనవుతున్నారు. దీనంతటికి కారణం మానవులలో ప్రేమ రాను రాను తగ్గుతుండటమే! దేవుడు ప్రేమా స్వరూపి. తనకు అనేక పిల్లలు కావాలనే కోరితో భూమిపై మానవులను చేయుటకు ముందే మనకవసరమైన సృష్టిని చేసి క్రమబద్ధీకరించిన ఆయన ప్రేమను వర్ణించుటకు మానవ హృదయాలోచనలు సరిపోతాయా? ఆలోచించండి ప్రియురాలా! మనము కూడా పిల్లలకు జన్మనిచ్చుటకు ముందుగా కొంత ప్రణాళిక వేసుకుంటాం. జన్మించిన తరువాత ఎంతో ప్రేమగా చూస్తాం. వారు పెరిగి పెద్దవారై మనకునూ వారికిని సంఘంలో పేరు తెస్తే ఎంతో సంతోషిస్తాము. మరి వారే ప్రేమ లేనివారై మన ప్రేమను మరచి మనలను అవమానిస్తే ఎంత వేధనకు గురవుతామో అనుభవించిన వారికి తెలుస్తుంది. అలాంటి దుర్భర జీవితాలు మనకు ప్రభువు దయచేయకుండును గాక! తన పిల్లలైన మనందరిని భూమిపై సుఖంగా జీవింపజేస్తూ మరణం తరువాత తన దగ్గరకు పిలుచుకునే ఆయన మాటలలో గల అపార ప్రేమను ఏమని వర్ణించగలం. ఆయన మనపై చూపిన ప్రేమను శరీరధారులై న నరులు ఎలా తెలుసుకుంటారు? దేవుడు ఆత్మ గనుక ఆయనను ఎవరూ చూడలేదు, చూడలేరు. అంతటి ప్రేమను కనబరిచే శరీరధారి భూమిపై ఎవరైనా వున్నారా అని చరిత్రలో వెతికితే ప్రభువైన యేసుక్రీస్తు అంతటివారిగా కనబడతారు. ఆయన బ్రతుకుకాలంలో నాయందు పాపముందని మీలో ఎవడు స్థాపించును? అని ఆనాటి సమాజాన్ని ప్రశ్నించారు. ఆనాటి నుండి నేటివరకు ఆయనపై ఎవరూ ఏమీ నిరూపించలేకపోయారు. ఆయనపై వివాదాలు కొందరు రేపినను అవి నిరూపింపబడలేకపో యాయి. ఆయన ఉత్తముడు కనుక దేవుని కుమారునిగా లోకంలో అంగీకరింపబడ్డారు గనుక మానవులను గూర్చి ఆయన పలికిన అనేక మాటలలో రెండు వచనాలు చదివి గ్రహించుకుందాం.


**"నీవు ఒక వెంట్రుకకైనను తెలుపుగా గానీ నలుపుగా గానీ చేయలేవు"**


**"మీలో ఎవడు చింతించుట వలన తన యెత్తు మూరెడు ఎక్కువ చేసుకొనగలడు?"**

ప్రియులారా పై మాటలు ఆయన పలికి సుమారు 1978 సంవత్సరాలు గతించినవి. మానవులు విజ్ఞానంతో అనేక రకాల యంత్రాలు, వైజ్ఞానిక సాధనాలు, ఔషధాలు కనిపెట్టినను పైమాటలు సజీవంగా నిలిచివున్నాయి. మానవులు వెంట్రుకలను నలుపుగా గానీ తెలుపుగా గానీ శాశ్వతంగా మార్చు శక్తి గల వాటిని కనిపెట్టలేకపోయారు. అలాగే ఎత్తు పెరుగుటకు ఎటువంటి సాధనాలు కనిపెట్టలేదు. శరీరాననికి సంబంధించి ఆయన పలికిన మాటలు ఇప్పటికీ సజీవంగా మనకు సాక్ష్యమిస్తున్నాయి. ఆయన మాటలు ఆత్మయు, జీవమునైయున్నవని ఆయనే పలికారు. వాటికి మరణం ఉండదు అని బైబిలు చదివి నమ్మిన క్రైస్తవులు తలంచుట తప్పుకాదు. ఎవరైనా వస్తువులను చేసిన వారే వాటి గురించి గ్యారంటీ ఇవ్వగలరు. వాటి లోటుపాట్లు వారికే తెలుస్తాయి గనుక వాటి గురించి చెప్పగలరు. శరీరాన్ని గురించి అప్పటి దినాలలో అంటే నేటికి 1978 సంవత్సరాల క్రితం చెప్పబడిన మాటలను అప్పటి నుండి ఇప్పటితరం వరకు ఏ తరము వారూ తప్పు అని చెప్పలేకపోయారు. నిరూపించే ఔషధాలు, సాధనాలు కనిపెట్టలేకపోయారు. నేటి విజ్ఞానయుగంలో ఉన్నవారు ముందుత రం వారు కనీసం ఊహించలేనటువంటి అద్భుత పరికరాలు కనిపె ట్టారు. యేసుక్రీస్తు మాటలు మాత్రం సజీవంగా నిలిచేవున్నాయి. ఆలోచిస్తే ఇది మన కన్నులకెంతో ఆశ్చర్యం. ఇటువంటి అనేక మాటలు బైబిలు నందు వ్రాయబడినవి. అవి దేవుని మాటలు (వాక్యాలు)గా క్రైస్తవులు నమ్ముట తప్పుకాదు సుమా!

ఇటువంటి ఎన్నో వాక్యాల వలన బైబిలు దేవుని గ్రంథమని, లోకంలో ప్రాముఖ్యత గల గ్రంథమని, అందుగల మాటలు దేవునివని లోకం నమ్మునట్లు క్రైస్తవులు ప్రకటించుట వారికున్న బాధ్యత.

నాయుడు పోలి క్లినిక్
డాక్టర్ ఆర్.ఎస్. నాయుడు (ఆర్.ఎం.పి.డబ్ల్యు.ఎ)
సెక్టర్-4 దర్గ బజార్,
ఆరిలోవ కాలనీ, విశాఖ-40
గమనిక : పేద ప్రజలకు, మధ్య తరగతి ప్రజలకు ముఖ్యంగా క్రైస్తవ సోదరులకు అందుబాటులో వుండే ఏకైక హాస్పటల్.

క్రైస్తవ వివాహ వేదిక
(కె.ఎస్.ఆర్. మినిస్ట్రీస్)
క్రిస్టియన్ మ్యారేజ్ బ్యూరో, అనకాపల్లి
మా వద్ద అన్నికులములకు చెందిన డాక్టర్స్, ఇంజినీర్స్, ఉద్యోగ, వ్యాపార, సేవకుల సంబంధాలు కలవు. ఆసక్తి గలవారు సంప్రదించవలసిందిగా కోరుచున్నాము.
వివరాలకు :
డోర్ నెం. 14-8-45,
శేఖర్‌రావు పెట్రోల్‌బంక్
ఎదురుగా, నిదానం దొడ్డి,
అనకాపల్లి, విశాఖ జిల్లా, ఫోన్
: 08924-224886,
సెల్ : 93944 25186

పాస్టర్ కొలగాని
శ్రీనివాసరావు, డైరెక్టర్



## ఒక చిన్నమాట

మీరు క్రైస్తవులు కాకపోతే, ఈ కరపత్రం మీకు అర్థం కాదు, చదవకండి.
ఒకవేళ మీరు క్రైస్తవ విశ్వాసులయితే-మీతో ఒక చిన్నమాట.
మీరు ప్రభువైన యేసును యదార్థంగా ప్రేమిస్తున్నారు. యేసునామం ఈ లోకంలో ఘనపరచబడాలని మీరు కోరుకుంటున్నారు. ఎవరైనా ప్రభువును గూర్చి క్రీస్తుమార్గాన్ని గూర్చి చులకనగా మాట్లాడితే మీ హృదయం గాయపడుతుంది. మీరెంతో బాధపడుతారు-నిజమేకదూ?
ఈ కారణాన్ని బట్టి-ప్రస్తుత క్రైస్తవ సమాజంలో నెలకొన్న పరిస్థితులను చూసి మీరు ప్రతిక్షణం ఎంతో దుఃఖపడుతున్నారు.
"క్రీస్తు సంఘం ఇన్ని శాఖలుగా ఎందుకు చీలిపోయింది?" ఒక డినామినేషన్ వారికీ మరో డినామినేషన్ వారికీ మధ్య తీవ్ర ద్వేషం ఎందుకు వేళ్లూనుకుని వుంది?
"క్రైస్తవు లందరికీ దేవుడొక్కడే, దేవ గ్రంథమూ ఒక్కటే అయినపుడు-అందరూ ఎందుకు కలిసి మెలిసిుండరు?" అని మీలోమీరే మధనపడుతున్నారు-
"క్రైస్తవులందరూ ఒకే కుటుంబంగా, అన్నదమ్ములుగా కలిసి మెలిసి ఉంటే ఎంత బాగుండును!" అని మీరు కొనమ్మి వేల సార్లు అనుకున్నారు -కదూ?
అందరూ కలిసి ఉంటే బాగానే వుంటుంది-కాని అది ఎలా సాధ్యమవుతుంది?
ఒక్కొక్క గుంపునకు ఒక్కొక్క బోధ ఉంది. ప్రతి డినామినేషన్‌కూ ఒక ప్రత్యేక సిద్ధాంతం ఉంది. శనివారం ఆరాధించే వారూ ఆదివారం ఆరాధించాలనే వారూ ఎలా కలిసి వుంటారు? పరిశుద్ధాత్మ కావాలనే వారూ, ఆత్మను ధూషించే వారూ ఎలా కలిసి వుంటారు?
అసలు చిక్కంతా సిద్ధాంతాలతోనే వచ్చిపడింది! ఇన్ని సిద్ధాంతాలు లేకుండా-ప్రపంచ క్రైస్తవ సమాజమంతా ఒకే బోధలో కొనసాగితే ఎంత బాగుండును!-అని కూడా మీరు లెక్కలేనన్ని సార్లు అనుకున్నారు-నిజమే కదూ?
మీలాగానే ఎన్నో కోట్ల మంది అనుకున్నారు, బాధపడ్డారు, ప్రార్థించారు...
మీకొక శుభవార్త-ఈ కోట్లాది మంది ప్రార్ధనలు దేవుడు విన్నాడు. సిద్ధాంత గందరగోళాన్ని తొలగించి, సమంజసమైన వ్యాఖ్యాన పద్ధతులతో లేఖనాలకు సరైన అర్థం చెప్పి, మొదటి శతాబ్ధపు బోధను తిరుగులేని విధంగా నిరూపించి స్థాపించడానికి దేవుడు ఒక దైవజనుడిని లేవనెత్తాడు. ప్రపంచ క్రైస్తవ ప్రజల ప్రార్ధనకు ఇతడు దేవుడు పంపిన జవాబు.
అయితే-ఇతడిని దేవుని ప్రజలు గురుతుపెట్టకుండా సాతాను అడ్డగించాడు. ఇతడి వ్యక్తిగత జీవితం మీద, ఇతడి బోధమీదా బురద చల్లించాడు.
అసూయపరులైన అనేకమంది క్రైస్తవ నాయకులు సాతానుకు సహకరించారు. దేవుడు పంపిన దైవజనుడి మీద అసత్య దుష్ప్రచారాలు చేసారు.
"జ్ఞానము లేని వాడు ప్రతి మాట నమ్మును" (సామెతలు 14:15) అన్న లేఖనం నెరవేరింది.
క్రైస్తవులలో అధిక సంఖ్యాకులు-తరచి చూడకుండా, పరిశోధించకుండానే ఆ దుష్ప్రచారాన్ని నమ్మారు.
అయినా దేవుడు ఈ దైవజనుడికి తోడైవుండి, అతడి సేవను బహుగా ఫలింపజేసాడు. విదేశీ సంస్థల సహాయం ఏ మాత్రమూ లేకుండా-కేవలం దేవునిపై ఆధారపడి ఈ భక్తుడు చేసిన సేవ ఈనాడు దాదాపు 400 సంఘాలుగా విస్తరించింది-ఇంకా అనుదినం విస్తరిస్తునే ఉంది-
ప్రపంచ సువార్త సేవా రంగంలోనే ఒక క్రొత్త చరిత్ర సృష్టించిన ఈ దైవజనుడు-
**అపొ. అద్దంకి రంజిత్ ఓఫిర్**
"ఒక మనుష్యుని మాట వినకమునుపు, అతడు చేసినది తెలిసికొనకముందు మన ధర్మశాస్త్రము అతనికి తీర్పు తీర్చునా?" అని అడిగాడు నికోదేము (యోహాను 7:51)
ఈనాడు **రంజిత్ ఓఫిర్** గారిని ప్రత్యక్షంగా చూసి వారి బోధను విని, లేఖనకాంతిలో వారి బోధను పరీక్షించకుండానే అనేకమంది క్రైస్తవనాయకులు విశ్వాసులూ వారిని ఎందుకు ద్వేషిస్తున్నారు?
వారు చెప్పేది వినకుండానే అది 'అసత్య బోధ' అని ఎలా తీర్మానించేస్తున్నారు?
'సంగతి వినకమునుపు ప్రత్యుత్తర మిచ్చువాడు తన మూఢతను బయలు పరచి సిగ్గు నొందును' అన్నాడు సొలోమోను - (సామెతలు 18:13)
మీరు ఆ గుంపులోని వారు కారు అని మా నమ్మకం- మీరు, 'సంగతి వినక ముందు' ప్రత్యుత్తరం ఇవ్వరు. ఎవరో ఏదో చెబితే గ్రుడ్డిగా నమ్మే అజ్ఞానులు మీరుకారు.
ఒక మనిష్యుని ప్రత్యక్షంగా చూసి, అతడు చెప్పేది సావధానంగా విన్న తరువాతనే - అతడి విషయంలో మీరొక అభిప్రాయానికి వస్తారు!
అందుకే మీరు మా 'ఓఫిర్ మినిస్ట్రీస్' ఉత్తరాంధ్ర శాఖ దశమ వార్షికోత్సవ సభలకు తరలిరండి. ఈ దైవజనుడికి దూరమై ఇన్నాళ్లు మీరు ఎంత నష్టపోయారో సభలకు తరలిరండి. ఈ దైవజనుడికి చేసిన ప్రార్ధనల జవాబు అక్కడ మీరు పొందుతారు.
'మేమింత వరకు మా విషయమై మీకు సమాధానము చెప్పుకొను చున్నాను మీకు తోచునేమో...' అన్నాడు ఒక సందర్భంలో అపోస్తలుడైన పౌలు (2 కొరింథి 12:19)
అలాగే ఆ విషయాలన్ని చెప్పడం ద్వారా మేము ఒక మనిషిని హెచ్చిస్తున్నామని ఒక వేళ మీరు భావిస్తారేమో! అయితే అది వాస్తవం కాదు ఒక వ్యక్తిని హెచ్చించడానికి మేము ఈ మాటలు మీకు చెప్పడం లేదు. 2 కొరింథీ 12:19లో పౌలు చెప్పినట్లు 'మీ క్షేమాభివృద్ధి కొరకు ఇవన్నియు చెప్పు చున్నాము'

మీ శ్రేయోభిలాషి
పాస్టర్ : వేల్పుల సత్యనారాయణ
ఓఫీర్ మినిస్ట్రీస్, ఉత్తరాంధ్ర శాఖ ప్రతినిధి

advt.

### జన్మదినోత్సవం జరుపుకున్న శాస్త్రవేత్త, భారతరత్న

## దేశ ప్రథమ పౌరుడికి శుభాకాంక్షలు

75వ జన్మదినోత్సవం జరుపుకున్న మన రాష్ట్రపతి ఎ.పి.జె. అబ్దుల్‌కలాం ఇదే స్ఫూర్తితో, ఆశయాలతో మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని క్రైస్తవనాడు ఆశిస్తోంది. పసి మనసు రాష్ట్రపతి, పిల్లలతో కలకలలాడు రాష్ట్రపతి భవన్. నిత్యం పిల్లలతో మాటలు, ఈ మెయిల్స్ ఇవి రాష్ట్రపతి భవనం ఆయనరాకతో వచ్చిచేరిన కొత్తసొగసులు. ఎప్పుడు పసిపిల్లలవలే నవ్వు ఆయన పసిమనసును ప్రస్ఫుటిస్తుంది. ఉన్నత విద్యావేత్త, మరెందరికో స్ఫూర్తి, రామేశ్వరంలో (తమిళనాడు)లో జన్మించి రాజధాని (ఢిల్లీ) వరకు ఆయన ప్రయాణం ఎందరికో ఆదర్శం. దేశ ప్రథమ పౌరుని కొరకు క్రైస్తవులు, క్రైస్తవేతరులు ప్రార్థించుట ఎంతైనా అవసరం. అటువంటి ప్రార్థనలే దేశ శాంతి సౌభాగ్యాలకు కారణం మనవంతు బాధ్యతగా ప్రభువుని ప్రార్థిద్ధాం! అయనను సదాకాలం శాంతితో నిండి పరిపాలనలో పరిపూర్ణత కలిగించాలని ప్రభువైన యేసుక్రీస్తు నామమున తండ్రియైన దేవుని వేడుకుంటున్నాము - ఆమేన్ ( క్రైస్తవనాడు)

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
**హెడ్ ఆఫీస్ :** 17-108,
సంజయ్‌గాంధీ కాలనీ, దుర్గాలయం
వెనుక, హనుమంతువాక జంక్షన్,
విశాఖపట్నం - 530 040,
ఫోన్ : 0891 - 6575527,
సెల్ : 98491 - 34647

# తప్పిపోయిన కుమారుడు

మనమందరము గొర్రెలవలె త్రోవతప్పిపోతిమి. మనలో ప్రతివాడు తన కిష్టమయిన త్రోవకు తొలిగెను. (యెషయా. 53:6)

మన ప్రభువైన క్రీస్తుయేసు నామములో క్రైస్తవనాడు పాఠకులకు ప్రేమవందనములు.

తప్పిపోయిన గొర్రె పోగొట్టుకున్న నాణెం, తప్పిపోయిన కుమారుడు . ఈ మూడు ఉపమానములను, మన ప్రభువారు భోదించారు. (లూకా 15: 3.24)

తప్పిపోయిన కుమారుని గూర్చి, వివరంగా తెల్సుకొందము. ఒక మనుష్యునికి ఇద్దరు కుమారులుండిరి. వారిలో చిన్నవాడు- తండ్రి నడుగగా అతడు వారికి ఆస్తిని పంచిపెట్టెను. కొన్ని దినములైన తరువాత ఆ చిన్న కుమారుడు సమస్తమును కూర్చుకోని దూర దేశమునకు ప్రయాణమైపోయి, అచ్చుట తన ఆస్తిని దుర్వాపారము వలన పాడుచేసెను. అంతయు ఖర్చు చేసిన తరువాత ఆదేశమందు గొప్ప కరువు సంబవింపగా, వాడు ఇబ్బంది పడసాగి వెళ్ళి ఆ దేశస్తులలో చేరెను. అతడు పందులను మేపుటకు తన పొలములోకి పంపెను. వాడు పందులు తిను పొట్టుతో తన కడుపు నింపుకొన ఆశపడెను గాని యెవడును వానికేమియు ఇయ్యలేదు. అయితే బుద్ధివచ్చినపుడు వాడు నాతండ్రి యొద్ద ఎంతోమంది కూలివాండ్రకు అన్నియు సమృద్ధిగా ఉన్నది నేనైతే ఇక్కడ ఆకలికి చచ్చిపోవుచున్నాను. నేను లేచి, నా తండ్రి యొద్దకు వెళ్ళి -తండ్రీ నేను పరలోకమునకు విరోధముగాను నీ యెదుటను పాపము చేసితిని. ఇకమీదట నీ కుమారుడననిపించుటకు యోగ్యుడను కాను, నన్ను నీ కూలివాండ్రలో ఒకనిగా పెట్టుకొనుమని అతనితో చెప్పుదుననుకొని లేచి తండ్రియొద్దకు వచ్చెను. వాడింకా దూరముగా ఉన్నప్పుడు తండ్రి వాని చూసి కనికరపడి పరుగెత్తి వాని మెడ మీదపడి ముద్దు పెట్టుకొనెను. అప్పుడు ఆ కుమారుడు అతనితో తండ్రీ నేను పరలోకమునకు విరోదముగాను, నీయెదుటను పాపము చేసితిని. ఒకమీదట నీ కుమారుడనని పించుటకు యోగ్యుడను కాననెను. అయితే తండ్రి తన దాసులను చూచి ప్రశస్త వస్త్రము త్వరగా తెచ్చి వానికి కట్టి, వాని చేతికి ఉంగరము పెట్టి, పాదములకు చెప్పులు తొలిగించుడి. క్రొవ్వినదూడను తెచ్చి వధించుడి. మనము తిని సంతోషపడుదుము. ఈ నా కుమారుడు చనిపోయి మరల బ్రతికెను తప్పి దొరికెనని చెప్పెను. అంతటవారు సంతోషపడసాగిరి.

తప్పిపోయిన కుమారుని ఉపమానం ద్వారా కొన్ని ఆత్మీయ పాఠములు నేర్చుకుందము. ఈ ఉపమానములో చెప్పబడిన తండ్రి మన పరలోకపు తండ్రికి సాదృశ్యము. మన మందరము తప్పిపోయిన కుమారునివలె తప్పిపోయిన వారము, పాపము చేసిన వారము, మన మందరము గొర్రెలవలె త్రోవతప్పిపోతిమి. యెషయా. 53:6.

తప్పిపోయిన కుమారుడు బుద్ధి తెచ్చుకున్నట్లు మనము మారుమనస్సుపొంది, దేవుని క్షమించమని అడిగి దేవునితో సమాధానపడాలని ఈ ఉపమానం భోదించుచున్నది.

తప్పిపోయిన చిన్న కుమారుడు చేసిన తప్పిదములు :

1. తండ్రి పట్ల నిర్లక్ష్యము తండ్రికి దూరంగా ఉండుటకు యిష్టపడుట. 2. తన ఆస్తిని దుర్వాపారము చేసి పాడుచేయుట. 3. అంతా ఖర్చుచేసి పందులు తిను పొట్టు తినుటకు ఆశించుట 4. మనుష్యుల సహాయం కోరుకొనుట.

మనలను పుట్టించిన దేవుడు మన పరలోకపు తండ్రి అని బైబిలు భోదించుచున్నది. మన మందరము దేవునిపట్ల నిర్లక్ష్యముగా ఉంటూ దేవునికి దూరంగా, దేవునితో సంబంధము లేకుండా ఉండుటకు కోరుచున్నాము. యిది పాపం. అలాగే దేవుడు మనకిచ్చిన శరీరఆరోగ్యం, ఆస్తిపాస్తులను తలాంతులను మన యిష్టానుసారంగా వాడుతూ పాపం చేస్తున్నాము. అపవిత్రమయిన పుగాకు, మద్యము, యితరమైన చెడు వ్యసనములు కలిగి మురికిని, దుష్టత్వమును ప్రేమించేవారముగా ఉన్నాము. నాల్గవదిగా మనుష్యులను ఆశ్రయించి మోసపోవుచున్నాము. ఇలాగు మనమందరము దేవుని ఏర్పాటు, మార్గములోనుండి తప్పిపోయాము. పాప శాపములతో ఉన్నామని గ్రహించాలి. యింకా బైబిలు యిలాగు భోదించుచున్నది.

నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు, గ్రహించివాడెవడును లేడు, దేవుని వెదకువాడెవడును లేడు, అందరును త్రోవతప్పి యేకముగా పనికిమాలిన వారైరి మేలుచేయువాడు లేడు, ఒక్కడైనను లేడు. వారి గొంతుక తెరచిన సమాధి తమ నాలుకతో మోసము చేయుదురు. వారి పెదవులక్రింద సర్ప విషమున్నది. వారి నోటి మాట శపించుటయు పగయు ఉన్నది. శాంతి మార్గము వారెరుగరు. వారిదృష్టి యెదుట దేవుని భయములేదు. రోమా,11.8.

ఈ తప్పిపోయిన కుమారుడు ఆకలితో, ఎవరు సహాయం చెయ్యలేని దుస్థితిలో బుద్దతెచ్చుకుని, తన మనస్సు, హృదయము తండ్రివైపు త్రిప్పుకొన్నాడు. తండ్రిదగ్గరకు వెళ్ళి, క్షమించమని అడుగుతాను, తన పనివారిలో ఒకనిగా చేర్చుకొనమని అడుగుతాను, అని నిశ్చయించుకొని తండ్రి దగ్గరకు ప్రయాణం అయ్యాడు. అలాగే నీవు ఎవరయిన, నేను పాపిని అని గ్రహించి, మన రక్షకుడైన క్రీస్తు సన్నిధిని కోరుకోని, ప్రభువా నేను పాపిని, నరక శిక్షకు పాత్రుడను నన్ను క్షమించు, నున్ను అంగీకరించు అని కన్నీటితో ప్రార్థించు.

తప్పిపోయిన చిన్న కుమారుడు తిరిగి రావటము గమనించిన తండ్రి కనికరపడి పరుగెత్తి వాని మెడమీద పడి ముద్దు పెట్టుకొనెను. అప్పుడు ఆ కుమారుడు తండ్రితో, తండ్రీ నేను పరలోకమునకు విరోధముగాను నీ యెదుట పాపము చేసితిని. ఇకమీదట నేను నీ కుమారుడననిపించుటకు యోగ్యుడను కాననెను. తండ్రి ఆ చిన్న కుమారుని క్షమించి ప్రశస్త వస్త్రము కట్టి, చేతికి ఉంగరము పెట్టి, పాదములకు చెప్పులు తొడిగించి, విందు ఏర్పాటు చేశాడు. యిది ఎంత గొప్ప ప్రేమ, క్షమాపణ తండ్రితో మరల సహవాసం, సంతోషం, కుమారుడుగా మరల స్వీకరింపబడుట యిది తండ్రియైన దేవుని సంకల్పములు మనకందరికి కూడా ఈ ఆత్మీయ ఈవులు దయ చేయుటకు దేవుడు సిద్ధంగా ఉన్నాడు.

మన తండ్రియైన దేవుని ప్రేమ క్షమాపణ క్రీస్తుయేసుతో మనకు తను కడిగి వేయుటకు యేసుప్రభువు కుమారుడుగా, అభిశక్తుడుగా, మానవావతారమెత్తి, సిలువలో మన పాప శిక్ష భరించి తన నిర్ధోషమయిన రక్తమును కార్చెను. యేసురక్తము ప్రతిపాపమునుండి మనలను పవిత్రపరచును.(యెషయా, 1:9)

మన ప్రభువైన యేసు చెప్పిన ఉపమానం ద్వారా ప్రభువు మనలను క్షమిస్తాడని చేర్చుకుంటాడని, పరలోకరాజ్యపు విందునకు సిద్ధపర్చునని నమ్ముదము. తప్పిపోయిన చిన్న కుమారుడు బుద్ధి తెచ్చుకున్నట్లు మనస్సు మార్చుకొని, పాప క్షమాపణపొంది పరలోకరాజ్యమును స్వతంత్రించుకొందము. అట్లు జీవించనిచో నరకమే గతి.

సహోదరుడా, సహోదరి, మారుమనస్సు, పాపక్షమాపణ అనుభవములు పొందితివా? లేనిచో దేవుని ఉగ్రతను ఎదుర్కోవాలి. ప్రభు బిడ్డగా జీవించుటకు మంచి తీర్మానము నేడే చేసుకోమని మనవి. ప్రభువు నిన్ను బలపర్చును గాక! -ఆమేన్

**గండి శామ్యూల్ జాన్** పి.ఎం. పాలెం

## టి.వి. కార్యక్రమములో క్రైస్తవ ప్రసంగములు

ప్రతి ఆదివారం
ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో పి. సతీష్ కుమార్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

ప్రతి సోమవారం
ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఆర్. సింగ్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో పి. జోషి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

ప్రతి మంగళవారం
ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జోయల్ జశ్వంత్ గుమ్మడి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో యు.సోలోమోను ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జాషువా డాన్యియల్ ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
తేజ టి.విలో టి.డి. ప్రసన్న కుమార్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

ప్రతి బుధవారం
ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాన్ లాజసర్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో సుదర్శన్ పి.జ్యోతి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జోసెఫ్ కిషోర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

ప్రతి గురువారం
ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. ఎస్తేర్ రాణి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో పి.జె. స్టేఫిన్‌పాల్ ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో క్రీస్తుజ్యోతి ఆశ్రమం (ఆర్.సి.ఎం) ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

ప్రతి శుక్రవారం
ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

ప్రతి శనివారం
ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. మోషేష్ చౌదరి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో దైవవాక్కి (ముత్తంగి) ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో యజ్ఞమూర్తి వేణుగోపాల్ ఉదయం 6-30 నుంచి 7గంటల వరకు
తేజ టి.విలో జి. శామ్యూల్ ఉదయం 6 నుంచి 6-30 వరకు
తేజ టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
ఈ-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 8-30 నుంచి 9 గంటల వరకు

## వర్షాలు, ఘర్షణల మధ్య

# అద్భుతంగా జరిగిన సువార్త కూటములు




యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్, విశాఖపట్నం ఆధ్వర్యంలో నిజామాబాద్‌లో 2006 అక్టోబరు 3,4,5 తేదీలలో వర్షాలు, ఘర్షణల మధ్య సువార్త కూటములు అద్భుతంగా జరుగుతున్న దృశ్యం.


బిషప్ కె. జాన్ పీటర్ ముఖ్య ప్రసంగీకులుగా ఈ నెల 3,4,5 తేదీలలో నిజామాబాద్‌లో క్రీస్తు రక్షణ సువార్త కూటములు ఘనంగా జరిగాయి. ఒక ప్రక్క వర్షాలు, మరో ప్రక్క ఘర్షణలు. అటువంటి సమయంలో దేవుడు తన కార్యము జరిగించుకున్న విధానం క్రైస్తవులనెంతో ఆనందింపజేసింది. నిజామాబాద్‌లో క్రైస్తవులందరినీ ఆశ్చర్యచకితుల్ని చేసింది. సభా ప్రాంగణం చుట్టూ వర్షాలు, సభా స్థలంలో దేవుని మహిమ కనబరిచేవిధంగా ఆటంకం లేకుండా ఏసుక్రీస్తు సువార్త ప్రకటన ఆలోచించు వారికి ఎంతో ఆశ్చర్యం. దేవుడు ఏర్పాటు చేసుకున్న వారికి జరుగు మేలులను గూర్చి ప్రసంగం చేయుట పరిస్థితుల సమతౌల్యాన్ని చాటిచెప్పింది. ఏర్పాటు చేసుకున్న మనందరం దేవుని శక్తిని, మహిమను లోకానికి చాటిచెప్పుట కొరకు జీవించుటకేనని, అలా క్రైస్తవులందరూ జీవిస్తూ భయభక్తులతో తమ విశ్వాస జీవితం గడపాలని, ప్రార్ధనా పూర్వక జీవితాలే మనకూ, లోకానికీ ఆశీర్వాదాలు తెస్తాయనే భావాన్ని మూడు రోజుల ప్రసంగంలో చెబుతూ ముగించారు. అటువంటి విపత్కర పరిస్థితుల్లో మూడు రోజుల కూటములు జరుగు విధానం తమకెంతో శక్తినిచ్చాయని యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ విశాఖపట్నం వారు దేవుని మహిమపరిచారు. ఇటువంటి ఎన్నో కార్యక్రమాలు ముందుందు జరుపుటకు దేవుడు తమయందు చేసిన సహాయానికై విశాఖ, అనకాపల్లి, నిజామాబాద్ యు.పి.ఎఫ్‌లో గల పాస్టర్లందరూ ఏకభావంతో దేవుని కృతజ్ఞతాపూర్వక వందనాలు సమర్పించారు. ఆంధ్రలో గల అనేక చోట్ల నుంచి వచ్చిన యు.పి.ఎఫ్ వారితోనూ, నిజామాబాద్‌లో గల విశ్వాసులతోనూ సభాప్రాంగణమంతా అటువంటి విపత్కర పరిస్థితుల్లో నిండిపోవుట దేవుని కార్యమే. జరుగబోయే విశాఖ, అనకాపల్లి సువార్త కూటములు కూడా అదేరీతిలో అద్భుతంగా జరుగునట్లు దేవుడు సహాయం చేయాలని క్రైస్తవనాడు సంపాదకీయం దేవుని ప్రార్థిస్తోంది. అటువంటి సభలు ఎవరు జరిపినా దేవుడు తన మహిమార్ధమై సహాయం దయచేయును గాక. –ఆమెన్ (అట్లవునుగాక)

# 'మీరు సహోదరులుగా వుంటున్నారా?'

అనకాపల్లి విజయా రెసిడెన్సీలో స్థానిక, స్థానికేతర కాపర్లతో 2006 డిసెంబరులో జరగబోవు మహాసభల కొరకు 'గెట్ టు గెదర్' 2006 సెప్టెంబరు 27న జరిగింది. 'మీరు సహోదరులుగా వుంటున్నారా?' అని బిషప్ కె. జాన్‌పీటర్ సూటిగా ప్రశ్నించిన విధానం క్రైస్తవులందరినీ ఆలోచింపదగినది. ఆయన ప్రసంగంలో ఐక్యత కలిగి వుండుటనేది రెండవ సంగతి, మొదటిది సహోదరులుగా ఉండుట. నేటి దినాలలో క్రైస్తవులు సహోదరులుగా ఉండుట ఎంతో కష్టమైపోతుంది అని తన మనసులో కలిగిన ఆలోచనే ప్రసంగ సారాంశం. ఈ విషయమై మనము ఆలోచిస్తే నూటికి 80 శాతం ఆ మాట నిజమే అనిపిస్తుంది. యేసుక్రీస్తును జ్యేష్టునిగా (అన్నయ్యగా) కలిగిన మనమందరము ఆయనకు మహిమగా కలిసి కార్యక్రమాలు జరిగించే వారిగా ఉంటున్నామా? మనకై మనము వేసుకోవాల్సిన ప్రశ్న ఇది. మనందరం క్రీస్తును మహిమపరచుటకు కూడి రావాలి. అప్పుడే సహోదరుల ఐక్యత వర్ధిల్లుతుంది. జరిగే కార్యక్రమం వారిదనో, వీరిదనో కాదు, యేసుక్రీస్తుదని గుర్తెరగాలి. అలా అందరూ కూడి జరుపు కార్యక్రమాలు మహిమకరంగా ఉండి అవి జరుగు ప్రాంతవాసులు ప్రభువైన యేసుక్రీస్తును మనలను బట్టి మహిమ పరచే వారిగా మారుటకు అవకాశం కల్పించిన వారమవుతాము. అపుడే క్రీస్తు మనపై పెట్టిన బాధ్యతను మన బ్రతుకు కాలంలో సక్రమంగా నిర్వర్తించువారమవుతాము. ఎవరికి వారే వేరై ఉండి చేసినది తక్కువ అందరూ కూడి చేసినది ఎక్కువ అని క్రైస్తవనాడు అభిప్రాయం. మనందరిదిని ఒకే కుటుంబమని అందరికినీ కన్నతండ్రి దేవుడని ఎరిగిన వారందరూ కలిసి మెలసి కార్యక్రమాలు ఘనంగా జరుగునట్లు చూస్తారు. బిషప్ జాన్‌పీటర్ ప్రసంగ సారాంశమంతా ఇదే ఉద్దేశ్యంతో కూడుకొని ఉంది. ఆయన ప్రసంగం వాక్యానుసారమై దేవుని ఉద్దేశ్యాన్ని (కీర్తన 133:1–3) సామాన్యులు సైతం గ్రహించినట్లు ఉందని గెట్ టుగెదర్‌లో పాల్గొన్న వారిలో అనేకులు అనుకొనుట క్రైస్తవనాడు ఎడిటర్ విన్నారు. దేవుని మనోభీష్టాన్ని నెరవేర్చుటలో సహోదరులందరూ ఐకమత్యం వహించి అనకాపల్లిలో జరగబోవు **క్రీస్తు రక్షణ సువార్త కూటములు** ఘనంగా జరుగునట్లు సహకరించాలని బిషప్ కె. జాన్ పీటర్ చెప్పారు.




**విశాఖ, మధురవాడ, స్వతంత్రనగర్‌లో బిషప్ కె.జాన్‌పీటర్ ప్రారంభించిన జీసస్ క్రైస్ట్ ప్రార్ధనామందిరం యొక్క విశేషాలు రాబోయే మీ అభిమాన 'క్రైస్తవనాడు'లో**






Printed & Published and Edited, Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, Behind Durga Temple, Visakhapatnam-40, Andhrapradesh, Ph : 9849134647, Printed at Vinay Off-set Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam-16